# నేడు దేవరకద్రలో మంత్రుల పర్యటన

**టూరిజం స్టడీ టూర్‌లో పాల్గొననున్న దామోదర రాజనర్సింహ, జూపల్లి**

**దేవరకద్ర,ఆగస్టు 3 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి నాయకత్వంలో ఆదివారం మంత్రులు, ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను టూరిజం హబ్‌గా మార్చేందుకు పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, టూరిజం శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చెందిన ఎమ్మెల్యేలు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే వంశీకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మేగారెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య తదితరులు కలిసి స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో స్టడీ టూరిజంలో భాగంగా పర్యాటక ప్రదేశాల సందర్శనకు రానున్నారు. పర్యాటక ప్రాంతాల సందర్శనలో భాగంగా ఉదయం 9 గం.లకు శ్రీశ్రీశ్రీ కురుమూర్తిస్వామి దేవస్థానం సందర్శన, ఉదయం 11 గం.లకు సరళాసాగర్, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను సందర్శించనున్నారు.



మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



ప్రిన్సిపల్ సెక్రటరీతో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- **వీడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ, ల్యాండ్ రెవెన్యూ అధికారి నవీన్ మిట్టల్**
- **హాజరైన వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి ఆగస్టు 3 ప్రభాతవార్త :** ధరణి లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్ పై ప్రిన్సిపల్ సెక్రటరీ ల్యాండ్ రెవెన్యూ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, ఒక వేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహాశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ముఖ్యంగా సక్సెషన్, మ్యూటేషన్ వంటివి లాగిన్‌లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీఓ , తహాశీల్దార్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, ఏ.ఓ భానుప్రకాష్, తహాశీల్దార్లు పాల్గొన్నారు.



జరిమానా నగదు చలాన్ కడుతున్న దృశ్యం

## కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దు

- **మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు**
- **41 మందికి రూ. 82 వేల జరిమానా**
- **మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ వెల్లడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత చాలా వరకు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఆక్సిడెంట్స్ అవుతున్నాయని ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో అన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం వాళ్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ఏటా ఎంతో మంది మరణిస్తూ వారి కుటుంబాలను రోడ్డు పాలు చేసుకుంటున్నారో ప్రజలు ఆలోచించాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీస్‌శాఖ, న్యాయశాఖతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు సురక్షితంగా ప్రయాణించే భద్రతను కల్పించడమే పోలీస్ ప్రధాన ఉద్దేశమని అందులో భాగంగానే పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్, విత్ ఔట్ హెల్మెట్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, ఇతర ఉల్లంఘనలకు నిత్యం తనిఖీలు చేపట్టి జరిమానాలు విధించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ సిబ్బంది మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నందు 41 మంది పట్టుబడి, నిహారిక, థర్డ్ జెఎఫ్‌సిఎం జడ్జి ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున మొత్తం రూ.82 వేల జరిమానా విధించారు. ఇకమీదట డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిలే లైసెన్స్ రద్దు చేస్తామని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మద్య సేవించి వాహనాలు నడపడం వల్లనే మీ కుటుంబమే కాకుండా మీ వల్ల ఇతరుల కుటుంబాలు కూడా రోడ్డున పడతాయని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిచి కౌన్సిలింగ్ చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై శంశుద్దిన్,ఆర్ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



నర్వ పిఎసిఎస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపి అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## రైతుల అభ్యున్నతే లక్ష్యం

- రైతుల ఇబ్బందులు తొలగించడానికే కేంద్రాల ఏర్పాటు
- ఎరువులపై ఎకరానికి ఏడాదికి రూ.18 వేల సబ్సిడీ
- నర్వ పిఎసిఎస్ కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంపి అరుణ
- ఎంపి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

4లో..

# ఇక స్వచ్ఛదనం.. పచ్చదనం



- రేపటి నుంచి ఈనెల 9వరకు ప్రత్యేక కార్యాచరణ
- సీజనల్ వ్యాధులపై సమరం..
- ప్లాస్టిక్ నియంత్రణకై అవగాహన
- కలెక్టర్లతో సీఎస్ శాంతికుమారి వీడియోకాన్ఫరెన్స్
- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేలా చర్యలు
- అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాల ఫోకస్
- ప్రతి శనివారం స్వచ్ఛదనం పచ్చదనం డేగా నిర్వహణ

గ్రామాలు, పట్టణాల్లో సోమవారం నుంచి ఈనెల 9వరకు ఐదు రోజులపాటు స్వచ్ఛదనం -పచ్చదనం పేరిట కార్యక్రమాలు నిర్వహించేందుకు సర్కారు శ్రీకారం చుట్టింది. ఈమేరకు మంత్రి సీతక్క శాసనసభలో ఇదే విషయాన్ని ప్రకటించారు. ఇప్పటికే సీఎం శాంతికుమారి కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ఐదు రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావిచ్చినా అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ ఆదేశించారు. ఈమేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు కార్యక్రమ నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈనెల 5నుంచి 9వరకు చేపట్టే కార్యక్రమాలపై వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, స్థానిక నాయకులు, యువజన సంఘాలను కార్యక్రమంలో భాగస్వాములు చేస్తూ పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ వర్గాల వారందరు విజయవంతం చేసేలా కృషి చేయాలని సూచించారు.

- మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3, ప్రభాతవార్త

**తేదీల వారీగా కార్యక్రమాలు**

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోనున్నారు. అదేవిధంగా వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై పాఠశాలల్లో అవగాహన కల్పించనున్నారు. ప్రతి గ్రామము పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడేలా మార్చేందుకు యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ రూపొందించనున్నారు. వర్షాకాలం దృష్ట్యా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు.
స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాలు



**ఆగస్టు 5న**

అధికారులు, ప్రజాప్రతినిధులు, యువతను భాగస్వాములను చేస్తూ ర్యాలీ నిర్వహించి శ్రమదానం చేయాలి. ప్రతి గ్రామ పంచాయతీ, మండల కేంద్రంలో గోడపై స్వచ్ఛదనం -పచ్చదనం ప్రతిబింబించే విధంగా చిత్రలేఖనం చేయించాలి. విద్యార్థులతో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి. ప్రజలు చెత్తను ట్రాక్టర్ లో కాకుండా వీధుల్లో వేసే ప్రాంతాలను గుర్తించాలి. మొక్కలు నాటాలి.

**ఆగస్టు 6నః**

తాగునీటి పై కార్యక్రమం. గ్రామంలోని అన్ని తాగు నీటి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించాలి. నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. చెరువు కట్టల పొడవునా మొక్కలు నాటించాలి. సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించాలి. 300 గజాలు ఆపైన స్థలంలో నిర్మించిన గృహాలకు ఇంకుడు గుంతలు ఉన్నాయా అని పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి.

**ఆగస్టు 7నః**

మురుగు కాలువలు శుభ్రం. గ్రామం, మున్సిపాలిటీల్లో ఉన్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల్లో నిలువ నీరు లేకుండా చేయించాలి. ఒక వేళ నీరు తొలగించలేని పక్షంలో ఆయిల్ బాల్ వేయడం, గంబుజియ చేపలు, వదలడం వంటివి చేయాలి. ఓపెన్ ప్లాట్లలో ఉన్న పిచ్చి మొక్కలు, మురికిని శుభ్రం చేయించాలి. ప్లాటు యజమాని శుభ్రం చేయించిన పక్షంలో అధికారులు శుభ్రం చేయించి జరిమాన వేయాలి. రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చడం, మరమ్మతులు చేయించాలి.



**ఆగస్టు 8ః**

ఆరోగ్య దినోత్సవం. ఆరోగ్య రీత్యా సీజనల్ వ్యాధుల పై పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రామ పంచాయతీలో అవగాహన కల్పించాలి. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధులు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయి అనేది చర్చించాలి. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే నిర్వహించాలి. వీధి కుక్కలను నియంత్రించడానికి పశు వైద్యుల ద్వారా కుక్కలను సంతాన నియంత్రణ శాస్త్ర చికిత్సలు చేయించాలి.

**ఆగస్టు 9ః**

డ్రైడే, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ. ప్రభుత్వ భవనాల పరిసరాలు శుభ్రం చేయించడం, పాడుబడిన ఇళ్ళు, రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. పచ్చదనంలో భాగంగా అయిదు రోజులు స్థలం దొరికిన ప్రతి చోట మొక్కలు నాటడం, ప్రతి ఇంటికి పళ్ళ మొక్కలు ఇచ్చి వాటిని నాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ఊరికి స్వాగత మార్గంలో, ఊరి చివరి భాగంలో రోడ్డుకు ఇరుపైపులా పెద్ద చెట్లు నాటించాలి.

**కమిటీల ఏర్పాటు..**

పై కార్యక్రమాల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. శని,ఆదివారం మండల, గ్రామ స్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి ఇదే విషయంపై చర్చిస్తారు. ప్రజలను భాగస్వాములు చేస్తారు. అదేవిధంగా ఆదివారం సాయంత్రం అన్ని గ్రామ పంచాయతీల్లో దండోరా వేయించి కార్యక్రమాన్ని విజయవంతం



చేసేందుకు ముందుకుసాగుతున్నారు. చెత్త సేకరించి ట్రాక్టర్, ఆటోల ద్వారా మైక్ ప్రచారం నిర్వహిస్తారు. ప్రతి అధికారి, సిబ్బంది ఈ కార్యక్రమ అమలు పై ప్రణాళిక ప్రకారం కృషి చేసి స్వచ్ఛ జిల్లాలుగా అడుగులు వేయాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ గ్రామ పంచాచాయతీ స్పెషల్ ఆఫీసర్లు రోజువారీ రిపోర్టులను జిల్లా పంచాయతీ అధికారికి సమర్పిస్తారు. మండలం పరిషత్ ఆఫీసర్లు జెడ్పీ సీఈవోకు రిపోర్ట్ అందజేశారు. ఇక మీదట మూడో శనివారం పచ్చదనం స్వచ్ఛదనం డేగా నిర్వహించనున్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**పెండింగ్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోండి**

**నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** ఈ నెల 14న జరగనున్న 3వ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, కక్షిదారులు విధిగా హాజరు కావాలని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్ డి.రాజేష్‌బాబు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో సివిల్ కేసులు 6482, క్రైమ్ కేసులు 7668 కేసులు ఉన్నాయని, వీటిని చాలా వరకు పరిష్కరించేందుకు వివిధ శాఖల అధికారులందరు చొరవ తీసుకోవాలని సూచించారు. కక్షిదారులు 3వ జాతీయ లోక్ అదాలత్‌కు విధిగా హాజరయ్యేలా ప్రయత్నం చేయాలని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. లోక్ అదాలత్‌లో పలు రకాల కేసుల పరిష్కారం కోసం అవకాశం ఉంటుందని, ఈ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఆగస్టు 14న నిర్వహించే 3వ జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకొని వివిధ కేసుల్లో ఉన్న కక్షిదారులు కేసుల నుంచి ఉపశమనం పొందాలని ఈ సందర్భంగా జిల్లా జడ్జీ రమేష్‌బాబు పిలుపునిచ్చారు. సమావేశంలో సేల్ జడ్జి సబిత, న్యాయమూర్తులు ఎన్.శ్రీనిధి, మౌనిక, మమతరెడ్డి, అదనపు ఎస్పీ రామేశ్వర్, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

## 3నెలల్లో ఎల్ఆర్ఎస్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**
- **ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూట్నీ కొరకు ప్రత్యేక బృందాల ఏర్పాటు : నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో నాన్ లే అవుట్ భూముల క్రమబద్ధీకరణ కోసం ధరఖాస్తు చేసుకున్న లేఅవుట్ ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను ప్రభుత్వం విధించిన గడువు మార్చి 2025 నాటికి సజావుగా పూర్తయ్యేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్‌పల్లి జిల్లా ఐ.డి.ఓ.సీ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి దానకిశోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం క్రింద వచ్చిన ధరఖాస్తులు వాటి ప్రస్తుత స్థితిగతులు,

-మిగతా4లో..



వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన కలెక్టర్ బదావత్ సంతోష్

## పది రోజులుగా పురుగులన్నమే గతి..

- **అనారోగ్యంతో దవాఖాన పాలైన విద్యార్థినులు**
- **వెల్దండ ఆదర్శ పాఠశాలలో ఘటన**

**వెల్దండ, ఆగస్టు 3 ప్రభాతవార్త:** విద్యార్థినులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాల్సిన ఆదర్శ వసతి గృహ విద్యార్థినులు పురుగుల అన్నం తిని ఆసుపత్రుల పాలైన సంఘటన వెల్దండ మండలంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థినులు గత వారం, పది రోజులుగా పురుగులతో కూడిన అన్నం తిని అనారోగ్యాల బారిన పడుతున్నారు. శనివారం అపరిశుభ్రమైన వాతావరణం తినడంతో విద్యార్థినులు అనారోగ్యం పాలు కావడంతో తోటి విద్యార్థినులు కలిసి ఆసుపత్రికి తరలించారు. వసతి గృహంలో అపరిశుభ్రతమైన వాతావరణం, కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు చేస్తూ విద్యార్థినులు జీవితాలతో చెలగాట మాడుతున్నారు. వసతి గృహలను పర్యవేక్షించాల్సిన ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లోపంతో వసతి గృహంలో ఇలాంటి పరిస్థితి దాపురించిందన్నారు. అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



అనారోగ్యంపాలైన విద్యార్థినులను ఆసుపత్రికి తీసుకెళ్తున్న దృశ్యం

## గ్రామాలన్ని స్వచ్ఛదనం పచ్చదనంతో ఉండాలి

●మండల స్పెషల్ ఆఫీసర్ జెడ్పిసీఈఓ కాంతమ్మ



**మల్దకల్ ఆగస్టు 3 ప్రభాతవార్త:** మల్దకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చ దనంపై ఎంపీడీవో ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ జెడ్పిసీఈఓ కాంతమ్మ పాల్గొ న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఈనెల 5వ తేది నుండి 9వ తేది వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు చేపట్టా లని ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమంలో విజయ వంతంగా అమలు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ఐదో తేది నుండి 9వ తేది వరకు ప్రతిరోజు చేయవలసిన కార్యక్ర మాలపై ఎంపీడీవో అందరికి అవగాహన కల్పించారు. గ్రామంలోని అందరిని సమావేశపరిచి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ చెన్నయ్య, అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, ఏపీఎం,ఏపీఓ, పంచాయితీ కార్య దర్శులు సీసీలు పాల్గొన్నారు.

## సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలి



**మల్దకల్ ఆగస్టు3 ప్రభాతవార్త:** సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని మల్ద కల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని సింగిల్ విండో ఛైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి ప్రార్థించారు. శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ భజన సప్తాహ కార్యక్ర మాన్ని దేవాలయ ఛైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్యచంద్రారెడ్డి, ఆధ్వర్యంలో అఖండ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. భజన సప్తాహం ఏడు రోజుల పాటు నిర్విరామంగా పగలు, రాత్రి కొనసాగుతుందని ఆలయ ఛైర్మన్ తెలిపారు. భజన మండలి సభ్యులకు దేవాలయం ఆధ్వ ర్యంలో భజన సదుపాయాలు కల్పించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో శేషదాశ వంశస్థులు, దీరేంద్ర దాస్, మధుసూదనాచారి, రమేశ్, రవి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్, వీరన్న, చంద్రశేఖర్ రావు, బాబు రావు, నాగరాజు శర్మ తదితరులు ఉన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న డిఎస్పీ



**మల్దకల్ ఆగస్టు3 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల డిఎస్పి సత్య నారా యణ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఛైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, కార్య నిర్వాహణాధికారి సత్య చంద్రారెడ్డి అర్చ కులు ఘనంగా స్వాగతం పలికి దేవాల యంలో అర్చనలు నిర్వహించారు. అనం తరం స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుక రించారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్, నాయక్, మధు, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

## దశ దిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి



**గద్వాల ఆగస్టు 3 ప్రభాతవార్త:** గద్వాల మండలం బీరెల్లి గ్రామాలలో మాజీ జెడ్పివైఎస్ ఛైర్మన్ సరోజ రమేశ్ నాయుడు ఇంటికి వెళ్లి ఆయన మాతృమూర్తి, దశదినకర్మ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఎమ్మెల్యే సతీమణి జ్యోతి వెంట ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మహిళా నాయకురాలు రాధా, నాయకులు రామకృష్ణనాయుడు, శ్రీరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**గద్వాల ఆగస్టు 3 ప్రభాతవార్త:** తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా మూడవరోజు అన్నప్రసాన కార్య క్రమాన్ని గద్వాలలోని బీసీ కాలనీ సెక్టార్‌లోని 20వ వార్డు అంగన్‌వాడి సెంటర్ 2లో నిర్వహించడం జరిగిం దని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కె.సుధారాణి తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని, ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని బిడ్డకు కచ్చితంగా ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగిం చాలని అన్నారు. 7వ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ఇవ్వాలని, 2 సంవ త్సరముల వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని తెలుపుతూ 6 నెలలు నిండిన బిడ్డకు అన్న ప్రసాన చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకటేశ్వరి, అరుణ, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి, నరేశ్, జిల్లా విమెన్ హబ్ కోఆర్డినేటర్ జోష్న, అంగన్‌వాడి టీచర్లు ఆయాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బస్సులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా



అమరచింత మండల పరిధిలోని కొంకనవాని పల్లె గ్రామంలో విద్యార్థులు ధర్నా

**అమరచింత,ఆగస్టు 3 ప్రభాతవార్త:** పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆర్టీసీ అధికారులు మరికల్ నుండి ఆత్మకూరు వరకు బస్సులు వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, కే రాఘవ డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల పరిధిలోని తుంకనోని పల్లె గ్రామంలో రోడ్డుపై విద్యార్థులు ధర్నా నిర్వ హించారు. పాఠశాల కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు మరికల్ నుండి ఆత్మకూరు వరకు ఉదయం ఒక బస్సు ఉండడం వల్ల విద్యార్థులు విద్యాలయాలకు సమయ వేళలకు వెళ్లలేకపోతున్నారని బస్సులు లేక విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. బస్సుల కోసం కొంకలోని పల్లె గ్రామంలో దర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని విద్యార్థి సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. విద్యార్థులు బస్సులు వేస్తామని హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని చెప్పడంతో పోలీసులు పలుమార్లు విద్యార్థుల దగ్గరికి వెళ్లి చర్చలు జరిపారు. విద్యార్థుల సమస్యను పై అధికా రులకు వివరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన కారులు ధర్నా విరమించారు. విద్యా ర్థులు చేస్తున్న ధర్నాకు ఎస్ఎఫ్ఐ మాజీ అధ్యక్షులు బి వెంకటేష్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రమేష్, మహేష్, మోహన్, అనిల్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## వెనుకబడ్డ వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ జడ్పిఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ జడ్పిఛైర్మన్ సరిత , మున్సిపల్ ఛైర్మన్ కేశవ్



**గద్వాల ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఎస్సి వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు కాంగ్రెస్ పార్టీ స్వాగతీస్తుందని మాజీ జడ్పి ఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ ఛైర్మన్ కేశవ్, సరిత తిరుపతయ్యల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పది సంవత్సరాలుగా ఎస్సి వర్గీకరణకు బిజెపి అడ్డుపడిందని, బిజెపి ఎస్సిలకు ఎలాంటి లబ్ది చేకూర్చలేదని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలోనే బట్టి విక్రమార్క మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వెనుకబడ్డ వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇసాక్, మధుసూదన్ బాబు,లక్ష్మిదేవి, చిన్నతిమ్మోజి, ఆనంద్, సురేష్, వెంకట్రాం రెడ్డి, జయమ్మ, కోటేశ్,రంజిత్, జగదీశ్, ఎల్లప్ప, దినేష్, తిరుమల్, కొండపల్లి, రాజశేఖర్ రెడ్డి, పెద్దపల్లి, రఘురెడ్డి,మహేశ్, రామకృష్ణ, కుర్వశ్రీను, నాగరాజు, భాస్కర్‌రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వయనాడు వరద బాధితులకు అండగా ఉందాం

● సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నర్సింహులు



విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు నర్సింహ

**గద్వాల ఆగస్టు 3 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో ఏర్పడిన విపరీత వరదలు విరిగిపడిన కొండ చర్యలు వల్ల 300 మంది మరణించారని అక్కడి బాధితులకు ప్రజలు అండగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు. కేరళ వరద బాధితుల అండగా శనివారం స్థానిక ధరూర్ మండల కేంద్రంలో ప్రజల నుండి విరాళాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడులో భారీ వర్షాలు ఆకస్మిక వరదలతో కొండ చర్యలు విరిగిపడి దాదాపు 300 మందికి పైగా పేద ప్రజలు మరణించారని, వందలాది మంది గాయపడ్డారని అన్నారు. ప్రాణనష్టంతో పాటు విపరీతమైన ఆస్తినష్టం జరిగిందని, నిరాశ్రయులైన పేదల కోసం అక్కడి ప్రజా ప్రభుత్వం అనేక సహాయక చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ ఆపద సమయంలో కేరళ ప్రజలకు అండగ దేశవ్యాప్తంగా ప్రజలు సహాయ సహకారాలు అందిస్తున్నారని మనం కూడా మన వంతు వీలైనంత సహకారం అందించాలని ప్రజలను కోరారు. వసుదైక కుటుంబ భావనతో ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండి, కష్టాలలో ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని అన్నారు. మనం పంపే ప్రతి రూపాయి అక్కడి పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. దేశంలోనే అన్ని రంగాలలో కేరళ ప్రభుత్వాన్ని అగ్రగామిగా నిలిపిన అక్కడి సర్కారుకు ఇటువంటి విపత్తు సమయంలో అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ధరూర్ మండల కేంద్రంలో ప్రజల నుండి మొత్తం 4573 రూపాయలు వసూలు అయిందని ఈ మొత్తాన్ని కేరళ ప్రజ ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. కేరళ రాష్ట్ర వరద బాధితులకు అండగా ఆర్థిక సాయం అందించిన ధరూర్ మండల ప్రజలకు సిపిఎం పార్టీ మండల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆర్థిక సాయాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహకు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దేవదాసు, మేకల నరసింహులు, ప్రవీణ్, తిమ్మప్ప, ఆంజనేయులు, రాజు ఉన్నారు.

## భూమిని కబ్జా చేశారన్న ఆరోపణలు అవాస్తవం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మణికుమార్

**అమరచింత ఆగస్టు 3 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ కేంద్రంలోని ఐదో వార్డులో సర్వే నెంబర్ 506 లో కాలనీకి చెందిన భూమిని కబ్జా చేశారని కాలనీవాసులు ఆరోపిస్తున్న ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని మణికుమార్ అన్నారు. శనివారం ఆయన అమర చింతలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 31.10.2008 సంవ త్సరంలో ఆత్మకూరుకు చెందిన సయ్యద్ అస్లాం అబ్దుల్ ఖాదర్ కుమార్ విన్ లకు చెందిన భూమి అమరచింత ఐదో వార్డులో ఒక ఎకరా మూడు గుంటలు స్వయంగా వారే నాకు 2008 లో ఒక ఎకరా మూడు గుంటాలు విక్రయించారని అన్నారు. అందుకు అప్పుడే వారు నాకు రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చారని ఆయన అన్నారు. కొన్న ఈ భూమిలో తాను 2018 సంవత్సరంలో రెవె న్యూ అధికారులకు దరఖాస్తు చేయగా వారు పంచనామ నిర్వహించి నాకు నాన్ అగ్రికల్చర్ లో ప్లాట్లు చేసుకుని విక్రయించుకునేందుకు 26 గుంటలకు నాలా అనుమతి ఇచ్చారు. కేవలం నేను నాన్ అగ్రి కల్చర్ కోసం 26 గుంటలకు మాత్రమే నాలా పరిమిషన్ తీసుకు న్నాను మిగతా 17 గుంటల భూమి అలాగే మిగిలి ఉంది. మిగిలి ఉన్న ఈ భూమిని కొందరు అపోహలతో ఇది కాలనీకి చెందిన భూమిని కొందరు తనపై దొంగ డ్యాక్యుమెంట్లు సృష్టించారని ఆరోప ణలు చేశారు. ఆరోపణలతో పాటు స్థానిక మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు కూడా చేశారు. అందుకు కమిషన్ నాకు నోటీసు కూడా పంపారు.అందులో కమిషనర్ కు నేను సంజాయిస్ కూడా ఇచ్చు కోవడం జరిగింది ప్రబుత్వ భూమి అయితే మున్సిపల్ కమిషనర్ సర్వే చేయించాలని నేను సర్వే చేయించాలని టిఫన్ కట్టి సర్వే కోసం దరఖాస్తు కూడా చేశాను ప్రభుత్వం సర్వే చేసి నేను కొన్న ఎకరా మూడ గుంటల భూమి నాకు అప్పజెప్పి మిగిలిన భూమి ఎంత ఉన్న అది నా ప్రమేయానికి నాకు సొంతం కాదు మిగిలిన భూమి అది కాలనీకి చెందవచ్చు లేదా ప్రభుత్వానికి చెందవచ్చు నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను చట్టపరంగా న్యాయబద్ధంగా పై వ్యక్తులతో ఎకరా మూడు గుంటలు కొనుగోలు చేశాను కాలనీ వాసులు కొందరు ఆరోపిస్తున్న దాంట్లో ఎలాంటి నిజం లేదని ఆయ న అన్నారు. ఇందుకోసం ఒరిజనల్ రిజిస్టర్ డాక్యుమెంట్లు జిరాక్స్ సెట్ కూడా కమినర్ కు పంపించాను. చట్టపరంగా తాను నడుచు కుంటానని ప్రభుత్వమే తన భూమిని సర్వే చేయించి ఇవ్వాలని ఆయనఅన్నారు. కొందరు డాక్యుమెంట్లు చూడకుండా కాలనీవాసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. వ్యక్తిగత స్వలాభం కోసం ఇలాంటివి చేయవద్దని కొందరికి ఆయన హితువు పలికారు.

## ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, మందకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం



**పెబ్బేర్ టౌన్ ఆగస్టు3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో శనివారం రోజు ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్స రాలుగా అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు నేడు పెబ్బేరు మున్సిపల్ సుభాష్ చౌక్‌లో పాలభిషేకం చేసిన పెబ్బేర్ టౌన్,రూరల్ బిజెపి నాయకులు కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్య క్షులు గౌని వేమారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కంచె ఆంజనేయులు, ఓబీసీ మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ పెబ్బేర్ అధ్యక్షులు నారాయణ, పెబ్బేరు పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్, వనపర్తి జిల్లా విద్యాసెల్ కన్వీనర్ ఆర్.నరసింహ నాయుడు, క్రాంతి కుమార్, శివ ల్యాబ్ రాఘవేంద్ర, శ్రీకాంత్, పాతపల్లి కుబేర్, నాగరాజు, రమేష్ ,గంధంశివ,రంగాపూర్‌రాముడు,మల్లేష్,రాజు,రామకృష్ణ, పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



చౌడేశ్వరి దేవి దేవాలయం



**పెబ్బేర్ టౌన్ ఆగస్టు 3 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని పిజెపి క్యాంప్ ధ్గర శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయం నందు ఆదివారం అమావాస్య అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఉదయం 6 గంటలకు అమ్మవారి అభిషేకము 7గంటలకు అమ్మవారి అలంకరణ 10 గంటలకు కుంకుమార్చన 11 గంటలకు బోనము అలంకరణ హారతి ఇవ్వబడును తదనంతరం 1 గంటకు అన్న ప్రసాద వితరణ జరుగుతుంది అని దేవా లయ కమిటీవారు తెలిపారు. అన్న ప్రసాద దాతలు రంగం నరసింహ, పెనుగొండ శ్రీనివాసులు,గుంపు విజయ్ శిలా, హనుమంతు వారి ఆధ్వ ర్యంలో అన్న ప్రసాద వితరణ జరుపబడును ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తొగట వీర క్షత్రియ సేవా సంఘం వారు కోరారు.

## ఆమడబాకుల ఆదర్శ పాఠశాలలో సాహిత్య సృజన కార్యశాల



కార్యక్రమంలో పాలొన్న అధ్యాపకులు

**కొత్తకోట ఆగస్టు 3 ప్రభాతవార్త:** గరిపెల్లి ట్రస్టు, పత్తిపాక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 30 పాఠశాలల్లో సాహిత్య సృజన కార్యశాలను శనివారం కొత్తకోట మండలం ఆమడబాకుల ఆదర్శ పాఠశా లలో నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణను ఇవ్వనున్నారు. ఈ కార్యశాలను ప్రిన్సి పాల్ శ్రీనివాసాచారి ప్రారంభించారు.సాహిత్య సృజన కార్య శాల కన్వీనర్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ కథలు రాయ డంలో మెళకువలు కథానిక లక్షణాలు, మంచి కథల లక్షణా లను అగ్ని పురాణంలో మొదలయిన కథానిక ఆధునిక కాలం లో కథలో వచ్చిన మార్పులను తెలుగు సాహిత్యంలో వచ్చిన ఉత్తమ కథలను విద్యార్థులకు సంక్షిప్తంగా పరిచయం చేశారు. కథలు చెప్పే సంస్కృతిని నేటి తరం మరచిపోతుందని చెప్తూ, బాల సాహిత్యంలో వచ్చిన నీతి కథలను వాటి యితివృత్తాలను విద్యార్థులకు విడమరచి చెప్పారు. అదే విధంగా కనుమరు గౌతున్న లేఖా సాహిత్యం గురించి వివరించి పిల్లలచే అవ్వా తాతలకు ఉత్తరంరాద్దాం రండి!అనే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విషయ నిపుణులుగా రాఘవేంద్ర శర్మ, తెలుగు అధ్యాపకురాలు వకుళమాలిక పాల్గొన్నారు.

## వీధి కుక్కల బారిన పడిన బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**గద్వాల ఆగస్టు 3 ప్రభాతవార్త:** చిన్నారులకు వీధి కుక్కల స్వైర విహారం విషయం తెలుసుకొని, కుక్కల కాటుకు గాయ పడ్డ బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చిన్నారి తల్లిదం డ్రులను కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య పరామర్శించారు. గద్వాల పట్టణంలోని 3వ వార్డు పరిధిలోని హమాలీ కాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం చేసి ఇద్దరు చిన్నారులపై దాడి చేశాయి.ఈ దాడిలో చిన్నారులు హస్మిత, రీషికి తీవ్ర గాయా లు కగా చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీని యర్ నాయకులు తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి రాజశేఖర్‌రెడ్డి, డిటిడిసి నరసింహ,3వ వార్డు నెంబర్ నరసింహ, పెద్దొడ్డి రామకృష్ణ, దౌదర్‌పల్లి జగదీష్ బాధితులను పరామర్శించారు.

## సబ్ రిజిస్టర్‌కు సన్మానం



**గద్వాల ఆగస్టు 3 ప్రభాతవార్త :** కొత్తగా వచ్చిన గద్వాల సబ్ రిజిస్ట్రార్ ముబాసిర్‌ను, బదిలీ అయినా సబ్ రిజిస్టర్ చంద్రశేఖర్ రెడ్డి రమ్య ఇండస్ట్రీస్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు బండ్ల రాజవేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గద్వాల జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ గా చంద్రశేఖర్ రెడ్డి ఇక్కడ పనులు చేసి బదిలీపై వనపర్తికి ట్రాన్స్ఫర్ అయి వెళుతున్న సందర్భంలో అదేవిధంగా గద్వాల సబ్ రిజిస్ట్రార్ గా అలంపూర్ నుంచి వచ్చిన కొత్త సబ్ రిజిస్టర్ ముబాషీర్ ను జిల్లా కేంద్రం లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బండ్ల రాజశేఖర్ రెడ్డి వారిని శాలువాలు కప్పి, పూల బొకే ఇచ్చి ఇద్దరీని ఘనంగా సన్మానిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ఎమ్మార్పీఎస్ సంబరాలు



**మాగనూరు,ఆగస్టు 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అంబే ద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కొరకు సుప్రీంకోర్టులో ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్నిస్తూ తీర్పు ఇవ్వడంతో సంబ రాలు అంబరాన్నంటాయి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టారు. టపాకులు కాలుసూత సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్ప, జిల్లా సీనియర్ నాయకులు జీర్గల్ నాగేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు హన్మంతు మాదిగ,మాగనూరు మండల కాలేజీ లెక్చ రర్ రామస్వామి మాదిగ, మాగనూరు మండల సీనియర్ మణి గిరి కృష్ణ మాదిగ, సంజీవ మాదిగ (ఆర్మీ) గజపతి మాదిగ, దినేష్ మాదిగ,పెద్దింటి లక్ష్మణ్ మాదిగ, ఎస్. మారెప్ప మాదిగ, తాయప్ప మాదిగ, వబయ్య మాదిగ, మొనప్ప మాదిగ, లచ్చప్ప మాదిగ,లక్ష్మణ్ మాదిగ,పరశురాం మాదిగ, అశోక్ మాదిగ, మహేష్ మాదిగ, దినేష్ మాదిగ, ఆంజనేయులు మాదిగ తదితరులు ఉన్నారు.

## మొబైల్ ఫోన్‌పై అవగాహన కార్యక్రమం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మాగనూరు,ఆగస్టు03 ప్రభాతవార్త:** గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలలకు, మహిళా శిశు సంక్షేమ శాఖ నారాయణపేట జిల్లా వారి ఆధ్వర్యంలో బాలల హక్కులు, చట్టా లపై అవగాహన కల్పించారు. అవగాహన కల్పించిన బాలలు మొబైల్ ఫోన్ వాడకం వల్ల జరిగే అనర్థాలు ఆన్‌లైన్ మోసాల గురించి వివరించారు. విద్యాహక్కు చట్టం 2009 దాని ప్రాము ఖ్యత బాల కార్మిక చట్టం 1986 గురించి వివరించారు. పోక్సో యాక్ట్ 2012 పిల్లలకు ఎదురయ్యే సమస్యలు వాటిని ఎదుర్కో వడానికి చైల్డ్ హెల్ప్‌లైన్1098 ఏవిధంగా, వినియో గించుకో వాలో వివరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ కౌన్సిలర్ విజయ్‌కుమార్, చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సి లర్ విద్యారాణి, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ బాలరాజ్, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంఛార్జ్ స్పెషల్ ఆఫీసర్‌కు ఘన సన్మానం



**కొత్తకోట ఆగస్టు 3 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామానికి నూతనంగా స్పెషల్ ఆఫీసర్ (ఇంచార్జ్) గా వచ్చిన మండల గీర్దావర్ వాసును, పంచాయతి కార్యదర్శి రాంచరణ్ ను నిర్వేన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువ తో సన్మానించారు. అనంతరం గ్రామానికి వచ్చిన అధికారులతో గ్రామ సమస్యల గురించి గ్రామ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విశ్వనాథం, అంగ న్వాడీ టీచర్‌అరుణ, ఏఎన్ఎంతిరుపతయ్య, ఆశవర్కర్ మనె మ్మ, బుక్ కీపర్ వెంకటేష్, వర్నే వెంకటన్న, కె నరేందర్ గౌడ్, మరెన్న మహేష్, పుల్లన్న రవి, పెద్దన్న శివ, జానకి రాముడు, మౌలాలి,ఆత్మకూరుశంకర్, ఆర్‌కొండన్న, మర్న రామచంద్ర య్య, పెంటన్న, బంటు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటివి

**ఇటిక్యాల ఆగస్టు3 ప్రభాతవార్త :** బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటివని మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్వైజర్ పరమేశ్వరి. గ్రామ ఏఎన్ఎంలు పుష్పమ్మ ఎలిజబెత్ లు గర్భిణి, బాలిం తలకు వివరించారు. శనివారం మండల పరిధిలోని సాతర్ల శివ నంపల్లి గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యత పై వివరిస్తూ తల్లిపాలన వలన బిడ్డలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని అలాగే తల్లిబిడ్డ కు పాలు ఇవ్వడం వలన తల్లులకు కలిగే లాభాలు. అలాగే బిడ్డ కు కలిగే లాభాలను గర్భిణీ. బాలింతలకు వాటి ప్రాధాన్యత పై వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్వైజర్ పరమేశ్వరి, ఏఎన్ఎం పుష్పమ్మ, ఎలిజ బెత్ అంగన్వాడి టిచర్ లు బియ్యమ్మ, శివమ్మ, ఆశ కార్యకర్తలు యశోద,కాంతమ్మ, సుజాత, అంగన్వాడి ఆయా లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీని చాటుకున్న హోంగార్డ్ విష్ణు



మొబైల్ ఫోన్ అందజేస్తున్న ట్రాఫిక్ ఎస్సై, హోమ్ గార్డ్ విష్ణు

**గద్వాల ఆగస్టు 3 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని రాజీవ్ మార్గ్ నందు శనివారం హోంగార్డ్ విష్ణు విధులు నిర్వహిస్తున్న సమయంలో బైక్‌పై వెళ్తున్న ఓవ్యక్తి మొబైల్ అనుకోకుండా ఆ వ్యక్తి ప్యాంట్ వెనక జేబులో నుండి కిందకు పడిపోయింది. అప్పుడే అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ కు కనబడటం తో మొబైల్ ను తీసుకుని ట్రాఫిక్ కార్యాలయంలో ఉన్న ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు చేతికి ఇవ్వడం జరిగింది. ఈ వ్యక్తి తన మొబైల్‌కు కాల్ చేయడంతో నీ మొబైల్ ఇక్కడ ఉంది రండి అని చెప్పడంతో ఆ వ్యక్తి ఆ మొబైల్‌కి సంబంధించిన బాక్స్, ఇన్సూరెన్స్ పత్రాలు చూపిం చడంతో తనదే అని నిర్ధారణ కావడంతో ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు, హోంగార్డ్ విష్ణు చేతుల మీదుగా ఆ వ్యక్తికి మొబైల్ అందజేశారు. ఈ సందర్భంగా తన నిజాయితీని చాటుకున్న హోంగార్డును ట్రాఫిక్ ఎస్సై అభినందించారు. అనంతరం మొబైల్ పడేసుకున్న వ్యక్తి ట్రాఫిక్ ఎస్సైకి హోంగార్డ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**గోపాల్‌పేట ఆగష్టు3 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలో శనివారం రోజు ఎస్సీ వర్గీకరణ జనాభా ధమాషా ప్రకారం రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చు అని సుప్రీం కోర్టు ఏడుగురు జడ్జిలతో తీర్పు ఇచ్చిన సందర్భంగా, మూడు దశబ్దాల పాటు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం వలన ఈ విజయం సాధించాంగలిగమని అందులో భాగంగానే గోపాల్ పేట మండలంలో మహజన సోషలిస్టు పార్టీ జిల్లా కో కన్వీనర్ గట్టుస్వామి మాదిగ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ చిత్ర పటాలను పాలాభిషేకం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గంధం గట్టయ్య, వెంకటస్వామి, కే చెన్నయ్య, బీజేపీ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, అరవింద్ రెడ్డి,బేడా బుడగజంగం అధ్యక్షులు సిరిగిరి మన్యం, అశోక్ రెడ్డి, సురేష్ గౌడ్, శివ నారాయణ, సత్యం బాలస్వామి,శ్రీను, దశరథం వెంకట్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**కెటిదొడ్డి,ఆగస్టు 03 ప్రభాతవార్త:** కెటిదొడ్డి కేంద్రంలోని రైతు వేదికలో స్వచ్ఛదనం, పచ్చదనంపై ఎంపిడిఓ ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ అక్బర్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ఐదవ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజు చేయాల్సిన కార్యక్రమాలపై ఎంపిడిఓ ఆంజనేయరెడ్డి అందరికి అవగాహన కల్పించారు. గ్రామంలోని అందరిని సమావేశపరిచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతంఅవుతుందని తెలిపారు.కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అక్బర్, మండల పంచాయతీ అధికారి కృష్ణమోహన్, అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, ఏపీఎం, ఎపిఓ, పంచాయతీ కార్యదర్శులు, సిపిలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**మక్తల్ టౌన్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** గతనెల జులై 11న జరిగిన రాష్ట్రస్థాయి ఎంపికలో భాగంగా నారాయణపేట జిల్లా నుండి 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌కి 5 మంది విద్యార్థులు ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌కి ముగ్గురు విద్యార్థులు, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌కి 6 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సన్మానించి అభినందించారు. ఎంపికైన వారిలో 8 మంది అమ్మాయిలు 6మంది బాలురు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు శారీరక, మానసిక శిక్షణ క్రీడారంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నో వేటర్ దరఖాస్తు గడుపు ఆగస్టు10 వ తేదీ వరకు పొడిగింపు

**గద్వాల ఆగస్టు3 ప్రభాతవార్త :** ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్య క్రమం కోసం అప్లికేషన్స్ దరఖాస్తు చేసుకునే గడువును పొడిగిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రకటించింది. ఆవిష్కర్తలు తమ ఎంట్రీలను సమర్పించడానికి ఆగష్టు10, 2024 వరకు ఆఖరి తేదీని పొడిగించడం జరిగింది. ఈ ఏడాది 6వ ఎడిషన్ తో ముందుకు వచ్చిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గ్రామీణ తెలంగాణాలో ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.స్థానిక సవాళ్లకు పరిష్కారాలను తీసుకువచ్చే ఉద్దేశంతో, తమ ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు తయారు చేసిన ప్రజలను రాష్ట్ర ప్రజలకు పరిచయం చేస్తూ, ఆ ఆవిష్కరణలను ఆగష్టు 15 న ప్రదర్శించే అవకాశాన్ని అందిస్తుంది. గ్రామీణ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఆవిష్కర్తను ఇంటింటా ఇన్నో వేటర్ కు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది. తమ అద్భుతమైన ఆలోచనలతో, స్థానిక సమస్యలకు ఆవిష్కరణలు తయారు చేసి ఆ సమస్యకు అడ్డుకట్ట వేసిన ప్రతి ఒక్క ఆవిష్కర్తను దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సవాళ్లను పరిష్కరించే అత్యంత ఆశాజనకమైన పరిష్కారాలు ఆగష్టు 15, 2024న అవార్డులతో గుర్తించబడతాయి. ఇంటింటా ఇన్నోవేటర్ కోసం తరఖాస్తు ప్రక్రియ చాలా సూలువుగా ఉంటుందని, ఆవిష్కర్తలు వాట్సాప్ ద్వారా 9100678543 కు దరఖాస్తులను సమర్పించవచ్చు.పేరు, వయస్సు,ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ గురించి 100 పదాల వివరణ, నాలుగు అధిక రిజల్యూషన్ చిత్రాలు, రెండు వీఇయోలు (2 నిమిషాలలోపు) పంపించగలరు.

## స్వచ్ఛదనం పచ్చదనంతో గ్రామాల రూపురేఖలు మారాలి

**ఇటిక్యాల ఆగష్టు3 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఆగష్టు 5 నుండి 9 వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం ఆయా శాఖల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు చేపట్టి గ్రామాల రూపురేఖలను మార్చేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి చీఫ్ ప్లానింగ్ అధికారి లక్ష్మణ్. ఎంపీడీవో మహమ్మద్ ఆజాద్ మోహియుద్దీన్. పంచాయతీ కార్యదర్శులకు ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 5 నుండి 9వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమాలు నిర్వహిస్తుండగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి చీఫ్‌ప్లానింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ ఎంపీడీవో మహమ్మద్ హాజార్ మోహియుద్దిన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు ఆయా శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని గ్రామంలో గల స్వచ్ఛంద వాలంటీర్లు,యువత, మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో 5వ తేదీ సోమవారం స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం ప్రారంభించాలని,6వ తేదీ మంగలవారం తాగునీరు వర్షపునీటి సంరక్షణ, 7వ తేదీ కాలువలు నీరు నిలిచిన ప్రాంతాలలో గంతలు పూడ్చడం. 8వ తేదీ ఆరోగ్యం వీధి కుక్కల బెడద పై దృష్టి సారించడం. అలాగే ప్రభుత్వ సంస్థలను శుభ్రపరచడం. అందకాక చివరి రోజు వన మహోత్సవంలో భాగంగా ప్రభుత్వ స్థలాలలో మొక్కలే నాకడం తదితర కార్యక్రమాలపై రోజుగా చేపట్టవలసిన కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని మండల కమిటీ గ్రామ కమిటీల ద్వారా ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో శివ జ్యోతి. నీటిపారుదల శాఖ ఏ.ఈ.వంశీ సాగర్, ఎంఈఓ అశోక్‌కుమార్,ఏపిఎం కురుమన్న, వైద్య ఆరోగ్యశాఖ ఎంపీహెచ్ ఈఓ శేఖరయ్య గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి లక్ష్మణ్

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

◆ పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్

**మక్తల్ టౌన్,ఆగష్టు 03 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరగనప్పుడు విద్యార్థుల పక్షాన ఉంటామని కడుపులో పెట్టుకొని చూసుకుంటామని కనీసం ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం అలాగే గత సంవత్సరం చేసిన పొరపాటులనే ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన సుమారుగా రూ. 4500 వేల కోట్ల ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాల్సి ఉన్నా ఇప్పటి వరకు చేయకుండా కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థుల సమస్యలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా విడుదల చేయకపోతే పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు శేఖర్, అజయ్, వెంకటేష్, బాలు, కృష్ణయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

## ఘనంగా ఏజిపికి సన్మానం


ఏజిపిని సన్మానిస్తున్న పద్మశాలి సంఘం సోదరులు

**ఉప్పునుంతల,ఆగస్టు 03 ప్రభాతవార్త:** అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ (ఏజిపి)గా నియామకమైన పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గంజి సుధాకర్‌ను పద్మశాలి సంఘం సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు,కోటకిశోర్, మ్యాకల సత్యనారాయణ, గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్, కుకుడాల శ్రీనివాసులు, మాకం సైదులు, క్యామ శేఖర్, నామని శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పెల్ బి నిర్వహణ



**ఉప్పునుంతల,ఆగస్టు03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఆంగ్ల భాషలో స్పెల్ బి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేందుకు స్పెల్ బి ఎంతగానో తోడ్పడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఇంగ్లీష్ భాష పదజాల అభివృద్ధికి స్పెల్లింగ్ బి ఎంత అవసరమని వారు చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులకు ఐదు గ్రూపులుగా విభజించి వారికి ఆంగ్ల భాష స్పెల్లింగ్ బి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేష్, చందన పాల్గొన్నారు.

## కేఎల్ఐ కాలువలో దూకి వివాహిత ఆత్మహత్య



**బిజినేపల్లి,ఆగస్టు 03 ప్రభాతవార్త:** వట్టెం శివారులోని కెఎల్ఐ కాలువలో శనివారం ఉదయం వెలుగొండ గ్రామానికి చెందిన కదారి నీలమ్మ (45) శవమై కనిపించింది. ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు గత గురువారం నీలమ్మ భర్త ఎల్లయ్య కుమారుడు శివ గ్రామసమీపంలోని పంట పొలంలో ప్రతి పంటకు పురుగుల మందు పిచికారి చేసినట్లు తెలిపారు.అదేరోజు వర్షం రావడంతో నీలమ్మ ఎల్లయ్యలు గొడవ పడ్డట్లు మృతురాలి కుమారుడు శివ ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు.గొడవ జరిగిన అనంతరం నీలమ్మ మనస్తాపానికి గురై కెఎల్ఐ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. వట్టెం శివారులో గుర్తు తెలియని మహిళ శవంలభించడంపై సోషల్ మీడియాలోప్రచారం చేయడంతో నీలమ్మ ఆచూకీ దొరికినట్లు పోలీసులువివరించారు.మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**మక్తల్,ఆగష్టు 03 ప్రభాతవార్త:** మండలంలోని దాసర్‌దొడ్డిలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిడ్డలకు తల్లి పాలనుంచి కలిగే మేలును వివరించి, తప్పనిసరిగా తల్లిపాలను పట్టించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ అరవింద్, ఎఎన్ఎం పద్మ, అంగన్‌వాడి టీచర్లు బసవలింగమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో సంబరాలు

**మక్తల్,ఆగష్టు 03 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు సానుకూల నిర్ణయం వెల్లడించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మక్తల్ మండలం చిట్యాలలో శనివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆటో అంజి, ఎర్ర నర్సింలు, మోహన్, నరేష్, ఆంజనేయులు, అంజప్ప, మూలింటి నరేష్, మ్యాతరి హన్మంతు, చిన్నలింగప్ప పాల్గొన్నారు.

## 5న వయోవృద్ధులకు ఆయుష్ సేవలు

**బిజినేపల్లి,ఆగస్టు 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వ హిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం అధికారి డా. సురేష్ తెలిపారు. అవకాశాన్ని 50 సంవత్సరాల వయసు దాటిన వారందరూ వినియోగించుకోవాలని తెలిపారు. వైద్య శిబిరం డా. అజహర్ అహ్మద్ వయో వృద్ధుల అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరీక్షించి ఉచితంగా మందులు అందించనున్నట్లు వివరించారు. రోగులు వచ్చేటప్పుడు తప్పకుండా ఆధార్ కార్డును తీసుకురావాలని తెలిపారు.

## వెల్కిచర్లలో ఒకే రోజు రెండు చోరీలు

◆ తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడిన గుర్తుతెలియని దొంగలు
◆ రు.50వేల నగదుతో పాటు ఆభరణాల అపహరణ

**భూత్పూర్,ఆగస్టు3,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ఇంటికి వేసిన తాళాలను పగులగొట్టి రు.50వేల నగదుతో పాటు రు.15వేల విలువ చేసే చెవి కమ్మలు, రు.15వేల విలువ చేసే దేవుడి దీపంచెమ్మెలు దుండగులు అపహరించుకు వెళ్లినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. గ్రామానికి చెందిన కుమ్మరి ఖాదరయ్య ఇంటి తాళాలు పగులగొట్టి రు.50వేల నగదు,ఎరుకలి కుర్మయ్య ఇంట్లో ఉన్న రెండు జతల చెవికమ్మలు,రెండు దేవుడి దీపం చెమ్మెలు దొంగిలించినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. కుమ్మరి ఖాదరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## శనేశ్వరస్వామికి అభిషేక పూజలు



**బిజినేపల్లి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** నంది వడ్డెమాన్ గ్రామంలో అమావాస్య శనివారం శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వరస్వామికి ప్రత్యేకంగా తిలాభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి వేదమంత్రోచ్చారణ మధ్య భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకంగా తిల తైలాభిషేక పూజలు చేశారు. ఆదివారం అమావాస్య తిథి ఉన్నందున భక్తులు స్వామివారిని విశేషంగా కొలవాలని,శనివారం ఆషాడ ప్రదోషకాలం సాయంత్రం వేళలో అమావాస్య స్థితి ఉండడంతో బ్రహ్మసూత్రం గల పరమశివుని దర్శనం చేయడం పుణ్య ఫలితమని చెప్పారు. ఆదివారం ఆషాడమాస అమావాస్య తిథి, పుష్యమి నక్షత్రం శనేశ్వరస్వామి వారి జన్మనక్షత్రమని, ప్రదోష కాలంలో శ్రావణ మాసం మొదలవుతుందన్నారు.శనేశ్వరస్వామి వారికి పూజించిన విశేష ఫలితం ఉంటుందని వివరించారు. భక్తుల శనిగ్రహ జన్మరీత్యా గోచార రిత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,శాంతి కొరకు శనేశ్వరస్వామిని నువ్వుల నూనె, జిల్లేడుపూలు, జమ్మి, జిల్లెడు ఆకులతో స్వామి వారిని పూజించారని అన్నారు.అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఆలయ ఛైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరేశఖర్, ప్రభాకర్,పుల్లయ్య, ఆలయఅర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్,జయంత్,సిబ్బందిగోపాల్‌రెడ్డి,భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఘన సన్మానం

**మక్తల్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** ఇటీవల వరంగల్‌లో జరిగిన క్రీడా పోటీల్లో మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని రాజేశ్వరి పాల్గొని, అసమాన ప్రతిభను కనబర్చడం ద్వారా అథ్లెటిక్స్ క్రీడా అకాడమికి ఎంపికైనట్లు హెచ్ఎం నాగేశ్వరయ్య తెలిపారు. అండర్ 14 విభాగంలో 300ల మీటర్లు, 400ల మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన రాజేశ్వరి క్రీడా అకాడమికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాజేశ్వరిని పూలమాల, శాలువాలతో అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్, రేణుక, పిడి పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

## పీఎం వాణితో వ్యాపార అవకాశాలు

◆ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం
◆ మీ ప్రాంతంలో వైఫై హాట్‌స్పాట్ (పిడిఓ) వ్యాపారాన్ని ప్రారంభించండి
◆ జిల్లా అగ్రికేటర్ రమేష్‌గౌడ్ వెల్లడి

**మహబూబ్‌నగర్, ఆగష్టు03 ప్రభాతవార్త:** వేగంగా అభివృద్ధి చెందుతు న్న డేటా కమ్యూని కేషన్ వ్యాపారంలో ప్రస్తుత అవకాశాలను అందిపు చ్చుకొని యువత రాణించాలని జిల్లా అగ్రికేటర్ రమేష్‌గౌడ్ తెలిపారు. బిఎస్ఎన్ఎల్ నుంచి కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎం వాణి పథకాన్ని సద్వినియోగం చేసుకుని యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. డేటా వినియోగంలో భద్రత, గోప్యతకు హామీ ఉంటుందని పేర్కొన్నారు. వ్యాపారం నాలుగు స్థాయిలో చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.



పీఎం వాణి ఆఫర్లు

**వ్యాపార నమూనాలు:** పిన్‌కోడ్ స్థాయి, జిల్లాస్థాయి, అసెంబ్లీ స్థాయి, రాష్ట్రస్థాయి 50,100,200ల మీటర్ల వైఫై సిగ్నల్ రేంజ్‌తో పరికరాలను ఉపయోగించి వినియోగదారులకు వైఫై సేవలను అందుబాటులోకి తీసుకురావచ్చని తెలిపారు. 100 రూపాయల రీఛార్జ్‌తో నెలకు 100 జీబీ డాటా అందించేలా అతితక్కువ ఖర్చుతో వినియోగదారులకు లాభం చేకూరేలా సంస్థ పథకాలు తయారు చేసిందన్నారు.అంతే కాకుండా సంస్థ తరపున అన్ని రకాల సాంకేతిక మద్దతు జట్టు శిక్షణలో సహాయం మార్కెటింగ్, అమ్మకాలను సంబం ధించి పూర్తి సహకారం ఉంటుందని వెల్లడించారు.

**వివిధ ఆదాయ అవకాశాలు:** పీఎం వాణి పథకం ద్వారా డైరెక్ట్ సేల్స్ ద్వారానే ఆదాయం పొందడం కాకుండా ఇతర మార్గాల్లో కూడా ఆదాయం పొందేందుకు అవకాశం ఉంది. రీఛార్జ్ ద్వారా, అమ్మకాలు, సూచన ద్వారా కూడా ఆదాయం పొందవచ్చని తెలిపారు. గ్రామీక్ష స్థాయిలో డిజిటల్ సేవలను వైఫై సేవలను అందుబాటు తీసుకొచ్చేందుకు ఓటి తక్కువధరలకే పథకాలు కేంద్రం రూపొందించిందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు రమేష్‌గౌడ్ 9949473309, సుశాంత్ 82877 24691 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## పర్యాటక శాఖ అధికారిగా కాల్వరాల నరసింహ



**వీపనగండ్ల ఆగష్టు3 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన నరసింహకు నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు నరసింహ తెలిపారు. ఈ ఉత్తర్వులు స్థానిక సంస్థల ఎన్నికల వరకు పర్యాటక శాఖ అధికారిగా ఉంటారని ఉత్తర్వులో తెలిపి నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నాకు ఈ పదవి రావడం జరిగిందని ఆయన తెలిపారు. మంత్రికి నేను ఎంతో రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఇది ఇలా ఉంటే గత ఎన్నికల కన్నా ముందు నుంచి కూడా జూపల్లి కృష్ణారావుకు సోషల్ మీడియాలో వివిధ అంశాలపై కృష్ణా రావుకు సంబంధించినటువంటి విషయాలను పోస్టులు పెడుతూ ఆయ న అనుచరుడిగా పేరు తెచ్చుకున్నాడు. అందులో భాగంగానే నరసింహ గత పాలకులు నరసింహ పైన కేసులు పెట్టి పోలీసులు స్టేషన్ల చుట్టూ తిప్పి వేధించిన సందర్భాలు కూడా కృష్ణారావుకు నమ్మిన బంటుక ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఆయన మన్నలు పొందాడు ఆయన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశీల ఉమమహేశ్వరం మల్లెలతీర్థం అమ్రాబాద్ మన్ననూరు శ్రీశైలం నల్లమల్ల అటవీ ప్రాంతం లాంటి పరిసరాలలో పర్యాటక శాఖ బాధ్యతలు కూడా ఆయనకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**మక్తల్,ఆగష్టు 03 ప్రభాతవార్త :** పట్టణ సమీపంలోని కొత్త గార్లపల్లి రోడ్డులో శనివారం తెల్లవారుజామున రైలు ఢీకొట్టడంతో పట్టణంలోని ఎల్లమ్మ కుంటకు చెందిన దంతనూర్ కుర్మప్ప (45) అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎప్పటిలాగే శుక్రవారం రాత్రి రైల్వే ట్రాక్ సమీపంలోని తమ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి కుర్మన్న శనివారం ఉదయం ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు రైల్వే ట్రాక్ వెంబడి పరిశీలించగా కుర్మప్ప మృతదేహం కనిపించింది. ఈ మేరకు రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## గుర్తు తెలియని బైక్స్ డీకొని ఒకరు మృతి, మరొకరికి గాయాలు


మృతి చెందిన సాయిరెడ్డి

**కొత్తకోట ఆగష్టు 3 ప్రభాతవార్త:** స్వగ్రామం నుండి కొత్తకోటకు పని మీద సైకిల్ మోటార్ పై వస్తుండగా రోడ్ దాటుతుండగా కర్నూల్ నుండి హైదరాబాద్ వెళ్తున్న మోటార్ సైకిల్ డికొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయలైన సంఘటన కొత్తకోటలో జరిగింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కొత్తకోట మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయి రెడ్డి, వెంకట్ రెడ్డితో కలిసి మోటార్ సైకిల్ పై కొత్తకోట కు వస్తున్నారు. మదర్ థెరిస్సా జంక్షన్ దగ్గర రోడ్ దాటుతండగా కర్నూల్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని మోటార్ సైకిల్ వెనక నుంచి బలంగా డికొట్టింది. దింతో సాయి రెడ్డి, వెంకట్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే కొత్తకోటలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో సాయిరెడ్డి మృతి చెందారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వ్యక్తి కనబడుట లేదు


ఆంజనేయులు

**కొత్తకోట ఆగష్టు 3 ప్రభాతవార్త :** నా భర్త కనబడటం లేదని ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్లో భార్య మణెమ్మ పిర్యాదు చేసింది. పోలీసుల వివరాల ప్రకారం కొత్తకోట మండల కానాయపల్లి గ్రామానికి చెందిన బోయ ఆంజనేయులు జులై 30న రాత్రి భోజనం చేసి పడుకున్నామని తెల్లవారుజామున లేవగానే నా భర్త ఆంజనేయులు లేదని భార్య పిర్యాదులో తెలిపింది. ఆ రోజు చుట్టు పక్కల తెలిసిన ఊళ్ళో వెతికిన ఆచూకీ తెలియలేదని తెలిపారు. నీలి రంగు టీషర్ట్, తెలుపురంగు షార్ట్ వేసుకున్నాడని ఆచూకీ తెలిసిన వ్యక్తులు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం

**వెల్దండ, ఆగస్టు03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన కొమ్ము సింధూర మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతుంది. సింధూర చదువుకు గాను ప్రతి సంవత్సరం రూ.10వేల ఆర్థిక సహాయం అందిస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్‌కుమార్ ఇచ్చిన హామీలో భాగంగా మొదటి, రెండవ సంవత్సరాలకు రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.శనివారం మూడవ సంవత్సరానికి సంబంధించి ఆర్థిక సహాయండబ్బులను సంజీవ్‌కుమార్ యాదవ్ సింధూర తండ్రి వెంకటయ్యకు అందించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, దినేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# రైతుల అభ్యున్నతే లక్ష్యం

- రైతుల ఇబ్బందులు తొలగించడానికే కేంద్రాల ఏర్పాటు
- నర్వ పిఎసిఎస్ కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంపి అరుణ
- ఎంపి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త :** రైతులన్నలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అన్నదాతల శ్రేయస్సు పక్షంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా నర్వ మండల పిఎసిఎస్ కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి మాట్లాడుతూ రైతులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఎరువులపై ఎకరానికి ఏడాదికి 18 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తోందని, కిసాన్ సమ్మాన్ కింద ప్రతి రైతుకు ఏడాదికి 6 వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తోందని, రైతులందరూ ఈ ఎరువుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి అరుణ సూచించారు. ఈ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంత మందికి రుణమాఫీ అయిందో లెక్కలు చెప్పాలని కోరారు. అర్హులందరికి రుణమాఫీ అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత కేంద్ర ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

**ఎంపి సహకారంతో అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే**

ఎంపి అరుణమ్మ సహకారంతో నర్వ అభివృద్ధి చేసుకుందామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కోసం అవసరం అయితే ఎంపి అరుణమ్మ సహాయ సహకారాలు ఉండాలని కోరారు.

**ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ...**

నర్వ పిఎసిఎస్ కేంద్ర ప్రారంభోత్సవంలో భాగంగా శిలాఫలకం ఓపెనింగ్‌లో మళ్లీ ప్రోటోకాల్ ఇష్యూపై కాంగ్రెస్, బిజెపి శ్రేణులు గొడవకు దిగారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుని పేరు తొలగించాలని బిజెపి ఆనవాయితీ ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు గొడవకు దిగడంతో శిలాఫలకం ప్రారంభించకుండానే ఎంపి అరుణమ్మ అక్కడినుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.

## 3నెలల్లో ఎల్‌ఆర్‌ఎస్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్ధేశించుకున్న ప్రణాళిక మొదలుగా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తులకు సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి న్యాయపరమైన ధరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలు పెట్టాలని నిర్ణయించామన్నారు. ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల స్క్రూటీనిని సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టమ్ అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తులపై ప్రజా ప్రభుత్వంలో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వానికి నష్టం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70వేల 708 ధరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4లక్షల 28వేల 832 ధరఖాస్తులు స్క్రూటీని చేసి 60 వేల 213 ధరఖాస్తులు ఆమోదించి సదరు భూములను క్రమబద్ధీకరణ చేశామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దాదాపు 20లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల స్క్రూటీని ప్రారంభించాలని, 4వ దశలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటీనీ ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ క్రింద ఉన్న ధరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, అదే దిశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ జిల్లాలోని ధరఖాస్తుల స్థితిగతులను పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి అన్ని విధాల అర్హులైన లబ్ది దారులకు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులకు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, డీపీఓ కృష్ణ, కలెక్టరేట్ తహసీల్దార్ కార్తీక్‌కుమార్, డిస్ట్రిక్ మేనేజర్‌నరేష్, నాగర్‌కర్నూల్,కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణాల మున్సిపల్ కమిషన్లు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలివ్వాలి



**బిజినేపల్లి,ఆగస్టు 03 ప్రభాతవార్త :** జన్మనిచ్చిన ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని ప్రోగ్రాం అధికారి స్త్రీ వైద్యనిపుణులు డా. ఎ. శ్రీనివాసులు సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగూరు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో బాలింతలు, గర్భవతులు మహిళలకు ప్రత్యేకంగా తల్లిపాల వారోత్సవాలపై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. డా. ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత ఇవ్వాల్సిన సందర్భాలు, తల్లి పాటించాల్సిన శుభ్రతలపై ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు తరచుగా బాలింతలకు, గర్భవతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా టీకాల అధికారి డా. కె.రవికుమార్ నాయక్ పుట్టిన ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ద్వారా ప్రాణాంతక వ్యాధి నిరోధక టీకాలు ప్రభుత్వం ఉచితంగా శిశువులకు, చిన్నారులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కౌమారదశ ఉన్న పిల్లలకు టీకాలు ఇప్పించడంలో నిర్లక్ష్యం వద్దని, ప్రతి చిన్నారికి ఉచితంగా ప్రాణాంతక వ్యాధుల నిరోధక టీకాలు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ఇస్తున్నట్లు బాలింతలకు, తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో లట్టుపల్లి ఆరోగ్య పర్యవేక్షకులు శశికళ, బాలమణి, మంగనూరు వైద్యారోగ్య సిబ్బంది టి. యాదగిరి, జ్యోతి,అంగన్‌వాడి సిబ్బంది సుగుణ, మమత, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు, చిన్నారులు పాల్గొన్నారు.

## చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం

**వెల్దండ, ఆగస్టు 03 ప్రభాతవార్త:** చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరమని, పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీమతి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా చిన్నారులచే అన్నప్రాసన్నం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మాసమ్మ, ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎం, కిశోర బాలికల తల్లులు పాల్గొన్నారు.

### తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష : అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి

**రాజాపూర్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి పేర్కొన్నారు. శనివారం తల్లిపాల వారోత్సవాలు రాయపల్లి గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంజిత్‌కుమార్, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, అంగన్‌వాడి టీచర్, సైదా, ఏఎన్‌ఎం లక్ష్మి, ఆశ కార్యకర్త మాధవి, ఆయమ్మ సత్యమ్మ, బాలింతలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై

**కెటిదొడ్డి,ఆగస్టు 03 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందిన్నె చెక్‌పోస్టు దగ్గర శనివారం సాయంత్రం తెలంగాణ కర్ణాటక సరిహద్దు ప్రాంతం నుండి వచ్చిపోయే వాహనాల్లో రవాణా చేస్తున్న సామాగ్రిని, మోటార్ వెహికల్స్ ఆపి ఎస్సై తనిఖీ నిర్వహించారు. అదేవిధంగా వాహన దారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, సీటు బెల్టు హెల్మెంట్ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు వారి వెంట ఉంచుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహన దారులు మద్యం తాగి వాహనాలు నడపకూడదని వాహనదారులను హెచ్చరించారు. వాహన దారులు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వాహన దారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీతరాములు కళ్యాణం

**ఇటిక్యాల ఆగస్టు 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండ రామాలయంలో శనివారం స్వామి వారి పునర్వసు జన్మ నక్షత్రం పురస్కరించుకొని ఆలయ అర్చకులు భువనచంద్ర దత్తు స్వామి.భానుమూర్తిల ఆధ్వర్యంలోఘనంగా సీతారాములు కళ్యాణోత్సవం నిర్వహించారు .స్వామివారి కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలరాగ హైదరాబాద్‌కు చెందిన రుద్ర వికాస్ సంస్థ వారు ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా వల్లూరు గ్రామానికి చెందిన మద్దూరు నాగేశ్వర్ రెడ్డి 500 రామకోటి పుస్తకాల ముద్రణకు 13 వేల రూపాయలు సహాయం అందించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలిపారు .

## దొంగిలించబడిన ఫోన్ అప్పగింత

**గోపాల్ పేట,ఆగస్టు3 ప్రభాతవార్త:** గోపాల్ పేట మండలంలోని ఎదుట్ల గ్రామంలో సూపర్ వైజర్‌గా పని చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా నివాసి ఎం యుగంధర్ గత నెల 10వ తారీఖు రోజున తన ఒప్పో స్మార్ట్ ఫోన్ ను గోపాల్ పేట మండల కేంద్రంలో పోగొట్టుకున్నానని గోపాల్ పేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగిందని దానిని సిఈఐఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దానిని గుర్తించి శనివారం రోజున ఒప్పో ఫోన్‌ను బాధితునికి అప్పజెప్పడం జరిగినదని గోపాల్ పేట మండల పోలీసులు తెలిపారు.

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





వీసీలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హాజరైన జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు3 ప్రభాతవార్త:** ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై శనివారం మధ్యాహ్నం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ దానకిషోర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా ఖమ్మం కలెక్టరేట్ నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొనగా జయ శంకర్ భూపాల్ కలెక్టరేట్ నుండి రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 131,135,138 ద్వారా ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, దాదాపు 3 సంవత్సరాల నుండి దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణ కొరకు ఎదురుచూస్తున్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు దూరం చేసేందుకు ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరించేందుకు నిర్దిష్ట మార్గనిర్దేశాలు జారీ చేసి జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అందువల్ల ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ప్రభుత్వ భూమిని అక్రమాదారులకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని న్యాయ బద్ధంగా ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ఆమోదించాలని సూచించారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...ఎల్.ఆర్.ఎస్ లను ఆమోదం తెలపడానికి ఒక నిర్దిష్ట విధి విధానం ప్రకటించడం జరిగిందన్నారు. తేది 26-8-2020 వరకు వచ్చిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించెందుకు ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్4 స్థాయిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎల్1 స్థాయి రెవెన్యూ ఇన్స్పెక్టర్, టి.పి.ఒ క్షేత్రస్థాయిలో వెళ్లి ప్లాటు పరిశీలన చేయాల్సి ఉంటుంది. ఎల్2,టి.పి.ఒ,డిప్యూటి తహశీల్దార్ పరిశీలన, ఎల్3లో మున్సిపల్ కమిషనర్, డి.పి.ఒలు ఉంటారన్నారు.ఎల్4 కలెక్టర్ స్థాయిలో తుది అనుమతి జారీ చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్లు తమ విస్తృత అధికారాలనుఉపయోగించి అవసరం అయితే తాత్కాలిక సిబ్బం దిని నియమించుకుని మార్చి, 2025లోగా అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని అన్నిమున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో అనధికార లే-ఔట్లలో ఏర్పాటు చేసిన ప్లాట్లు , వచ్చిన దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా విభజించుకొని ప్లాట్ దగ్గర వెళ్లి జియో ట్యాగ్ చేసి అనుమతి ఇవ్వడానికి ఉన్న ఆస్కారాలు, రిజెక్ట్ చేయడాన్ని గల కారణాలతో నివేదిక తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వెళ్లి వివరాలు సేకరించేందుకు ఎల్1 టీమ్ లను నియమిస్తామని తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవి కాకుండా న్యాయబద్ధంగా ఉన్న ప్లాట్లకు ఎల్.ఆర్.ఎస్ ఆమోదించేందుకు చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్‌సంచిత్‌గంగ్వార్,మున్సిపల్‌కమిషనర్లు, డి.పి.ఒ పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ నిర్దేషిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి



వీసీలకి హాజరైన జిల్లా కలెక్టర్, అధికారులు

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరన కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ నర్సింగ్‌రావుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు .2020 నాటి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని,అదే విధంగా నీటి వనరులు ,కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ సంబంధించిన దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండిగ్‌లో ఉన్నాయని,వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాప్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.ఎల్‌ఆర్‌ఎస్ సంబంధించిన జిల్లా మండల మున్సిపాల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దరఖాస్తుదారులకు ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వివరించాలని ,ఎల్‌ఆర్‌ఎస్ కింద ఉన్న దరఖాస్తులకు మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఈదిశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ కాంతమ్మ మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాల పెంపే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి

### - నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు





సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో నాగర్‌కర్నూల్, తెల్కపల్లి, తాడూర్ మండలాల ఉన్నత పాఠశాలల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు ఫిజికల్ సైన్స్ కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపైన కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబర్‌లో నిర్వహించే జాతీయ సాధన పరీక్షలో నాస్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయిలో 3వ, 6వ, 9వ తరగతుల విద్యార్థుల్లోని అభ్యసన సామర్థ్యాలను జాతీయ స్థాయిలో పరీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తెలుగు, ఆంగ్ల ఫిజికల్ సైన్స్, గణిత సామర్థ్యాలపై మరింతగా దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో పరీక్షించే విద్యార్థుల సామర్థ్యాల్లో జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేలా తరగతి గదుల్లో బోధన పద్ధతులు జరగాలన్నారు.స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణను మరింత సమర్ధవంతంగా నిర్వర్తించి విద్యార్థుల సామర్థ్యాలను రానున్న నవంబర్ నాటికి మెరుగు పర్చాలని సూచించారు. ఇటీవల గజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా పదోన్నతులు పొందిన రమేష్, భాస్కర్‌రావు, సుఖ జీవన్‌రెడ్డిలను సన్మానించారు. ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు కేవలం ఫిజికల్ సైన్స్ బోధనల విధులను నిర్వర్తించేలా చూడాలని ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కృష్ణారెడ్డిలు డీఈఓకు వినతి పత్రాన్ని అందించారు. సమావేశంలో పాఠశాలల ప్రధానో పాధ్యాయురాలు లత, మూడు మండలాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు

### డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు



ఉప్పునుంతల సహకార బ్యాంకులో రుణాల డాక్యుమెంట్లపై సంతకాలు చేస్తున్న డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు

**ఉప్పునుంతల,ఆగస్టు 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు తిరిగి రుణాలు అందజేయడం జరుగుతుందని డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో తిరిగి అందుకునే రైతుల డాక్యుమెంట్లపై సంతకాలు చేశారు. మండలంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో దాదాపు మూడు వేల పైబడి రైతులకు రుణమాఫీ వర్తించిందని, రైతులకు సకాలంలో వారి విజ్ఞప్తులకు బ్యాంకు సిబ్బంది కృత నిశ్చయంతో పని చేస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని డిసిసిబి డైరెక్టర్ సత్తుభూపాల్‌రావు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేకంగా సంఘ సీఈఓ రవిందర్‌రావు బ్యాంకు సిబ్బందిని ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు తిరిగి రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ పొందిన రైతులకు సకాలంలో వారికి తిరిగి రుణాలు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంఘ సీఈఓ కొత్త రవిందర్‌రావు, సిబ్బంది అంతటి మల్లయ్యగౌడ్, శేఖర్‌రెడ్డి, శంకర్, వెంకటరమణ, రజిత, శోభ, రాముడు, కాశన్నలను ప్రత్యేకంగా అభినందించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**మక్తల్, ఆగస్టు 03 ప్రభాతవార్త :** ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పలువురు లబ్దిదారులకు శనివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలోని తన నివాసంలో గంప కతలప్పకు రూ. 17 వేలు, కట్ట రఘుకు రూ.60 వేలు, తిరుపతి లింగప్పకు రూ. 8 వేల విలువ గల చెక్కులను అందించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోళ్ల వెంకటేష్, గణేష్, రవికుమార్, కట్ట వెంకటేష్ పాల్గొన్నారు.

**పాఠశాల తనిఖీ...:** మండలంలోని జక్లేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం అందుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

**దరఖాస్తులను కలెక్టర్ లాగిన్‌కు పంపించాలి**

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రి బోయి ఆదేశం**



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త :** ధరణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్‌పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సిసిఎల్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్‌లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, ఒకవేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లను సూచించారు. విడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహసిల్దార్‌లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, ముఖ్యంగా సక్సెషన్, మ్యూటేషన్ వంటివి లాగిన్‌లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీఓ, తహసిల్దార్‌లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్‌రావు, ఆర్డీఓ నవీన్, తహసిల్దార్‌లు పాల్గొన్నారు.

## మూస పద్ధతిలో బోధన విడనాడాలి

- ◆సృజనాత్మకంగా బోధించాలి
- ◆విద్యార్థులకు ఆశించిన అభ్యసనా సామర్థ్యాలు రావాలి
- ◆మహబూబ్‌నగర్ డీఈఓ రవిందర్



మాట్లాడుతున్న డీఈఓ రవిందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త:** బోధనా సామర్థ్యాలు పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, దేవరకద్ర బాలికల ఉన్నత పాఠశాల, పేరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కన్మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేములలో జరిగిన పాఠశాల కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ ఆయా పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి కార్యాలయంలోని రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు విద్యార్థులు హాజరులను పరిశీలించారు. రెగ్యులర్‌గా పాఠశాలకు రాని విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా విద్యార్థి ఎక్కువ రోజులు పాఠశాలకు రాకపోతే వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులు ఆశించిన అభ్యసన ఫలితాలను సాధించడానికి బోధనా విహారము పటిష్టంగా తయారు చేసుకుని తరగతి గదిలో విద్యాబోధన చేయగలగాలని తెలియజేశారు. తరగతి గదిలోని విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని తద్వారానే జాతి నిర్మాణం జరుగుతుందని దేశ ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మూల కారణం అవుతారని అన్నారు. మూస పద్ధతిలో బోధన చేయకుండా సృజనాత్మకంగా బోధించాలని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేటట్లు పాఠశాల వైపు ఆకర్షితులు అయ్యేటట్లు పాఠశాలలో బోధన అభ్యసన కృత్యాలను నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచించారు. కనుమనూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలసభ కార్యక్రమాన్ని పరిశీలించారు. పేరూర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్

**అడ్డాకుల,ఆగస్టు 03 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలసభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. డీఈఓ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రోజు హాజరై మంచి విద్యాభ్యాసాన్ని పొందాలని, ప్రతి విద్యార్థి తప్పకుండా పాస్ కావాలని సూచించారు. ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన ప్రసంగించారు. పిల్లలతో ముఖాముచ చర్చలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జి. జ్యోతి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

